
మాస్టర్ రైటర్
సూర్యదేవర
రామ్మోహనరావు
85 th Novel
of your Favourite Novelist
త్రికాల
యజ్ఞం

మాస్టర్ రైటర్

# సూర్యదేవర రామ్మోహనరావు

*85th Novel of your Favourite Novelist*

# త్రికాలయజ్ఞం

మధుప్రియ పబ్లికేషన్స్
మాచవరం • విజయవాడ - 520 004

# TRIKALA YAGNAM

(Serialised in 'Swathi' Weekly)

By :

**SURYADEVARA RAM MOHANARAO**

(C) Author

Published by :

MADHU PRIYA PUBLICATIONS

Machavaram, Vijayawada - 520 004

First Edition :

**2009**

Price :

Rs. 120-00

Cover Design :

**Durga Rao**

Printers :

**SRI PARAMESWARI PRESS**

Vijayawada - 2

# నా జన్మ కారకుల దివ్యస్మృతికి...



## కీర్తిశేషులు శ్రీ సూర్యదేవర అనంతయ్యగారు
## కీర్తిశేషురాలు శ్రీమతి సూర్యదేవర వెంకట నరసమ్మగారు

వెండి మేఘం కిందకు దిగినట్టుగా, దూరంగా కృష్ణానది. ఆ పక్కన అంతెత్తున ఇసుక దిబ్బలు... వాటి పక్కనే మేట వేసిన లంకలు.

వర్షాకాలంలో అప్పుడప్పుడు అతిథిగా వచ్చి, ఆత్మీయంగా పలకరించి కృష్ణలో అంతర్భాగమైపోయే మునేరు...

నీటిపాయల్ని రెండుగా చీల్చుకుంటూ పరుగెత్తే లాంచీలు... పడవలు... అల్లంత దూరంలో అమరావతి ఒడ్డు...

ఆ ఒడ్డునే వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు తన ఏలుబడిలో నిర్మించిన అమర లింగేశ్వరస్వామి గుడి...

ఆ గుడిలోంచి నిరంతరం విన్పించే పవిత్రమైన గంటల ఆధ్యాత్మిక శబ్దాలు...

మహాశివరాత్రి ఎప్పుడొస్తుందా?

తిరునాళ్ళకు ఎప్పుడెల్దామా?

అని సంవత్సరం పొడవునా ఎదురుచూసేలా చేసే రథోత్సవం... అది భక్తో... సందడో... తెలీని వయసు.

మంచం జిలేబి... కట్టె మిఠాయి.... రంగుల రాట్నం... రంగు రంగుల ప్లాస్టిక్ కళ్ళజోళ్ళు.... రథంలాగే భక్తుల మధ్య దూరిపోయి, అస్తికత్వానికి ఆలంబనగా నిలిచే రథం తాళ్ళను స్పృశించడం... చివరిగా అమరలింగేశ్వరుని దర్శనం... తిరునాళ్ళు రెండురోజులూ పొందే అనుభూతిని, మిగతా 363 రోజులకు గుండె కుహకాల్లో దాచుకొని... అమ్మకిది, నాన్నకిది, అని గుర్తుపెట్టుకుని, గుప్పెటలో దాచుకున్న చిల్లరతో తీపి వస్తువులు కొనుక్కుని , అపురూపంగా చిన్నగుడ్డ సంచిలో వాటిని దాచుకోవడం...

నా చిన్ననాటి బాల్యాన్ని స్పర్శించిన ముచ్చటల్లో మరపురాని, మరచిపోలేని దృశ్యాలివి!

ఆ దృశ్యాల మధ్య ఇద్దరు వ్యక్తులు...

ఒకరు మున్నలూరు గ్రామానికి చుట్టుపక్కల దాదాపు ఇరవై ఐదు ఊళ్ళల్లోని ప్రజలు నాలుకగా తిరిగే సంప్రదాయ ఆయుర్వేద పశువైద్యంలో మేటి అయిన మా నాన్న కీర్తిశేషులు అనంతయ్యగారు.

ఇంకో వ్యక్తి.... నిత్యమూ పచ్చని వ్యవసాయపు పనుల్లో తిరిగే పనివాళ్ళని, జీతగాళ్ళని మెత్తని మాటలతో ఆకట్టుకునే మంచి మనిషి. క్రమశిక్షణని దాటితే ఎవరినైనా నిర్భయంగా మందలించే మా అమ్మ కీర్తిశేషురాలు వెంకట నరసమ్మగారు.

ఇంకా ఇద్దరు అన్నలు, ముగ్గురు అక్కలు, చివరిగా నేను....

ఇన్నేళ్ళ తరువాత నేను వెనక్కి తిరిగి చూసుకుంటే నాకంటి మధ్య నీటిపొరల్లా భౌతికంగా లేని మా అమ్మ, నాన్న... వీళ్ళే నా జీవితానికి మార్గదర్శకులు.

- సూర్యదేవర రామ్‌మోహన్ రావు

# త్రికాలయజ్ఞం

ఎటు చూసినా ఇసుక మైదానాలు... కుప్పలుగా ... గుట్టలుగా... చిన్న చిన్న పర్వతాలుగా.... వాటి మధ్య అందమైన స్త్రీ నాభి ప్రాంతంలా సన్నటి లోయలు...మధ్య మధ్యలో మడతలు... ఆకాశంలోంచి ఆరుగజాల చీరల్ని భూమ్మీదకు నలిపి విసిరేసినట్లుగా ఉన్నాయా ఈజిప్ట్ దేశపు ఎడారి మైదానాలు...

బంగారు ఛాయతో మెరిసిపోతున్నాయి ఇసుక రేణువులు.... ఆ ఎడారి భూముల్లోంచి... బిడారు ప్రాంతాల మధ్య నుంచి ఆ దేశాన్ని సుభిక్షం చేసేందుకన్నట్లు, అందుకే భగవంతుడు తనను ఆ ఇసుక మైదానాల మీదకు పంపించినట్లూ నైలునది ఉరుకులు పరుగులతో ప్రవహిస్తోంది గర్వంగా.... అందంగా... హొయలు పోతూ... నదుల్లోకే అందగత్తె నైలునది...

అందుకేనేమో ఆమెకా గర్వం... ఈజిప్ట్ ప్రాచీన నాగరికతను ఇతర ప్రాంతాలకు చేరవేసేందుకు తను మాత్రమే ప్రధాన మార్గమని కూడా నైలునదికి అహంభావం... అవును నైలునది నుంచి ఎర్రసముద్రం మీదుగా, అరేబియా సముద్రం దాటగలిగితే సింధూ నది.... కావేరీనది... కృష్ణానది...సాంస్కృతిక వారసత్వ రవాణా సాధనాల్లో నైలునది అత్యంత ప్రధానమైనది.

క్రీస్తు పూర్వం... 1331... దేశం... ఈజిప్ట్ ... ఎల్‌గిజా... కైరోకి దక్షిణాన ఉన్న పిరమిడ్ల నిర్మాణపు వింత ప్రపంచం. 2007 సంవత్సరం నుంచి లెక్కేస్తే 3,200 (సుమారు) సంవత్సరాల క్రితమే ఈజిప్ట్‌లో అత్యున్నత నాగరికత వేళ్ళూనుకుంది. 3,200 సంవత్సరాల క్రితమే ఈజిప్ట్ మొదటి రాజవంశపు, మొదటి ఫారో మోజెస్ రాజు నైలునది నుండి పంటలకు నీటిని పారించడానికి బేసిన్ పద్ధతి ప్రవేశపెట్టాడు.

నైలునది జలాలను ఇరవై కిలోమీటర్లు ప్రవహింపజేసి, నిల్వ ఉంచేందుకు ఒక జలాశయాన్ని నిర్మింపజేశాడు.

వరద సమయాల్లో వచ్చే నీటిని నిల్వ చేయడం అనే ప్రక్రియ ఆరోజులలోనే ఉందంటే నేటి భారతదేశపు రాజకీయ నాయకులకు బుద్ధి మందగించినట్లే కదా...

* * * * *

ఉదయం ఏడుగంటలు... ఈజిప్ట్ గిజా ఇసుక మైదానాలు కరిగించి పోత పోసిన బంగారం రంగులో మెరిసిపోతున్నాయి. క్రీస్తు పూర్వం 1285. టుటెంఖామెన్... ఈజిప్ట్ యువరాజు.

తొమ్మిదవ ఏటే ఈజిప్ట్ దేశానికి చక్రవర్తి అయ్యాడు కొన్ని ప్రత్యేక కారణాల రీత్యా...

ఈ సంఘటన జరగడానికి సరిగ్గా 12 సంవత్సరాల క్రితం... అంటే... క్రీస్తు పూర్వం 1297వ సంవత్సరం...

టుటెంఖామెన్ తండ్రి మహాచక్రవర్తి... మణుగుల కొద్దీ బంగారం, వజ్ర, వైఢూర్యాలతో తులతూగే అత్యంత సంపన్న చక్రవర్తికి ఒకరోజు రాత్రివేళ అంతఃపురంలో ఉండగా కుడికన్ను అదిరింది. తీతువు శబ్దం వినిపించింది.... కళ్ళ ముందునుంచే గుడ్లగూబ ఎగిరెళ్ళి పోయింది.

చక్రవర్తి దిగ్గున లేచాడు.

తక్షణం ఆస్థాన జ్యోతిష్కుణ్ణి ప్రవేశపెట్టమని ఆజ్ఞ జారీ అయింది.

ఆస్థాన జ్యోతిష్కులు వచ్చారు.

చక్రవర్తి చింతాక్రాంతుడై ఉన్నాడు... నుదుటి మీద చిరుస్వేదం... ఏ విషయం మీదా ఏకాగ్రత పెట్టలేని వ్యాకులత.

ఆస్థాన వైద్యులకు కూడా వర్తమానం వెళ్ళింది. చక్రవర్తి తమ ఆస్థాన జ్యోతిష్కుడికి అపశకునాల గురించి చెప్పాడు.

అంతఃపురం మొత్తం నిశ్శబ్దం.

భయం, ఉద్వేగంలో ముడుచుకున్నట్లుగా వున్న ఆ ఆపత్కాల సమయంలో...

ఆస్థాన జ్యోతిష్కుడు తన భుజానున్న ఒంటె చర్మపు తోలుసంచిలోంచి, కొన్ని చెక్కల్ని తీశాడు. వాటిని తీక్షణ దృష్టితో చూడటం ప్రారంభించాడు.

చక్రవర్తిలో భయోద్వేగం రెట్టింపైంది. కొద్ది సమయానికి తలెత్తిన జ్యోతిష్కుడు చక్రవర్తి వేపు విచారవదనంతో చూశాడు.

"మీ పూర్వీకులు గొప్పవారు మహారాజా చెయ్యాప్స్ పిరమిడ్... జోసర్ రాజు కోసం నిర్మించిన ఆ పిరమిడ్ భవిష్యత్‌లో కొన్నివేల సంవత్సరాలు మనగలుగుతుంది"

చక్రవర్తి గుండెల్లో రాయి పడింది.

"అంటే...?!" చక్రవర్తి సంభ్రమం...

"సక్కారాలో జోసర్ రాజుగారి కోసం కట్టించిన పిరమిడ్ మిగిలి ఉంటుంది. కొన్నివేల సంవత్సరాలైనా... మిగతా వాటి గురించి చెప్పలేను మహారాజా..."

"ఇంకా..."

"ఈజిప్ట్ నాల్గవ రాజవంశానికి చెందిన చెఫ్రెన్ మహారాజు పిరమిడ్ (స్పింక్స్) వేల సంవత్సరాలు మనగల్గుతుంది..."

చక్రవర్తి తల వంచాడు.

"చక్రవర్తిగారు క్షమిస్తానంటే... మరికొన్ని విషయాలు చెబుతాను... దైవ నిర్ణయాన్ని కాదనలేని అశక్తులం మనం..." భయపడుతూనే అన్నాడు జ్యోతిష్కుడు.

"ఫర్వాలేదు చెప్పండి" అన్నాడు చక్రవర్తి.

"మీకు త్వరలో ఒక కొడుకు జన్మించబోతున్నారు..."

చక్రవర్తి సంతోషించాడు.

కొంచెం ధైర్యం వచ్చింది.

"కాని ఆ చిరంజీవికి తొమ్మిదవ ఏట మీకు మరణం తప్పదు. ఇది అనివార్యం..."

చక్రవర్తి కళ్ళలో నీళ్ళు...

శరీరం భయంతో ఘనీభవించిపోయింది.

"క్షమించాలి... మీ కొడుకు తొమ్మిదవ ఏటే ఈ దేశానికి చక్రవర్తి అవుతాడు.."

తిరిగి చక్రవర్తి మోములో ఒకింత వెలుగు.

"యువరాజుగారు 18 సంవత్సరాల ఆరు నెలలకు మరణిస్తారు. అంతుపట్టని జబ్బుతో..."

చక్రవర్తి కుప్పకూలిపోయాడు.

పరిచారకులు సపర్యలు ప్రారంభించారు.

ఆపై చెప్పాలా వద్దా అన్నట్లు జ్యోతిష్కుడు ఆగిపోయాడు. చెప్పమన్నట్లుగా కనుసైగ చేశారు చక్రవర్తి.

"యువరాజుకి అద్భుతమైన దైవమందిరం (పిరమిడ్) కట్టించడం జరుగుతుంది..."

చక్రవర్తిలో చిన్న కదలిక...

"ఆ పిరమిడ్ మూడువేల సంవత్సరాల తరువాత ఓ శోధకుడి మూలంగా బయటపడిపోతుంది..."

చక్రవర్తి కళ్ళు ఆరిపోయాయి.

"అతని భౌతిక శరీరం (మమ్మీ) బయటకు వస్తుంది. అలాగే అతనికి సంబంధించిన వస్తు సంపద కూడా బయటకొచ్చి ఓ ప్రదర్శనశాలగా మారిపోతుంది.

దాన్ని నిర్మించిన వాస్తు స్థపతి ఇంహోతెఫ్-12 మీ వంశీయుల చేతుల్లో దుర్మరణం పాలవుతాడు. అతని కొడుకు ఇంహోతెఫ్ - 13 పదేళ్ళ వయస్సులోనే నైలునది ద్వారా ఎర్రసముద్రానికి, దానిద్వారా అరేబియా సముద్రంలోకి ప్రవేశించి, కావేరీ, కృష్ణా అనే నదుల ద్వారా హంపీ విజయ నగర సామ్రాజ్య ప్రాంతానికి చేరిపోతాడు.

దాంతో మీ సమాధుల (పిరమిడ్స్) నిర్మాణం ఆగిపోతుంది. పిరమిడ్స్ నిర్మించే కళ మనదేశంలోంచి శాశ్వతంగా అదృశ్యమైపోతుంది. ఇదీ దైవ నిర్ణయమే.

ఆ ఇంహోతెఫ్ వంశం నుంచే తాజ్‌మహల్‌ని నిర్మించే ఉస్తాద్ అఫండి అనే స్థపతి ఉద్భవిస్తాడు. చక్రవర్తిగారు నన్ను క్షమించాలి. జాతక చక్రం అలా వుంది. జన్మకుండలిని తిరగరాసే శక్తి ఎవరికీ లేదు.

మరణం... నాశనం... ఎవరికైనా, దేనికైనా తప్పదు. కాకపోతే ముందుగా తెలీడమే అత్యంత దురదృష్టకర సంఘటన... నేనయినా చెప్పగూడదు ... కాని చక్రవర్తి ఆదేశం... తప్పలేదు..." బాధగా అన్నాడా జ్యోతిష్కుడు.

*  *  *  *  *

ఆ జ్యోతిష్కుడు చెప్పినట్లుగానే ఆ రాజుకి ఒక కొడుకు జన్మించాడు. అతని పేరు టుటెంఖామెన్...

అతని తొమ్మిదవ ఏటే తండ్రి చనిపోయాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1160**

* * *

**Read other novels of Suryadevara Rammohana Rao @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Suryadevara+Rammohana+Rao&id=409**